Name www.apteachers.in No.: R: M:

# PRAGATHI COMPETITIVE STUDY CENTER

**Grand Test No. : 3 (16.02.2014) (TET-I) AVANIGADDA PH : 08671-272474**

1. ఒక వ్యక్తి ఇంటివద్ద నుంచి బయలుదేరే సమయంలో పిల్లి ఎదురొచ్చిందనే నెపంతో ఈ రోజు తను తలచుకొన్న పనులు జరుగలేదు అని చెప్పుకొనుచుంటే ఈ వ్యక్తి ఉపయోగించు కొంటున్న రక్షక తంత్రమేది
   1. విస్తాపనము   2. తదాత్మీకరణము
   3. ప్రక్షేపణము   4. పరిహారము

2. ఒక విద్యార్థి ప్రస్తుతము ఒక పద్యము నేర్చుకొన్న కారణంచేత గతంలో నేర్చుకొన్న పద్యమును మరచి పోయాడు, దీనిని ఈ అవరోధముగా గుర్తించాలి
   1. తిరోగమన అవరోధము 2. పురోగమన అవరోధము
   3. సూన్య అవరోధము   4. వివరించలేము

3. అంత:దృష్టి అభ్యసనమునకు సంబంధించి సరికాని అంశమేది?
   1. జీవిలో అంతర్‌దృష్టి అనునది క్రమంగా కాకుండా హఠాత్తుగా ఏర్పడుతుంది
   2. ప్రత్యక్ష పునర్వ్యవస్థీకరణ ద్వారా అభ్యసనం జరుగుతుంది
   3. ఒక విషయాన్ని జీవి ఏకాగ్రతతో, అవధానంతో పరిశీలించడం ద్వారా మెరుపు లాంటి ఆలోచనతో నేర్చు కోవడం జరుగును
   4. జీవి ఒక పనిని మళ్ళీ మళ్ళీ చేయడం ద్వారా నైపుణ్యంతో నేర్చుకోవడం

4. విద్యార్థి ఒక సమస్యకు ప్రకల్పనలతోపాటు, కార్యాకరణ సంబంధం గురించి చక్కగా ఈ దశలో ఆలోచించగలడని జీన్ పియాజె పేర్కొన్నాడు
   1. అమూర్త ప్రచాలక దశ   2. మూర్త ప్రచాలక దశ
   3. సంవేదనా చాలక దశ   4. పూర్వ ప్రచాలక దశ

5. గణిత సంబంధమైన అంకెలు, సంఖ్యలు మరియు సంజ్ఞలను గుర్తించడం లాంటి అంశాలలో పిల్లలు సమస్యలు ఎదుర్కోవడాన్ని ఇలా అంటారు
   1. డిస్‌ఫేసియా   2. డిస్‌లెక్సియా
   3. అగ్రాఫియా   4. డిస్‌కాల్కులియా

6. "Language and the mind" గ్రంధ రచయిత ఎవరు?
   1. కార్ల్ రోజర్స్   2. నోమ్‌చోమ్‌స్కీ
   3. వైగాట్ స్కీ   4. జీన్ పియాజె

7. విద్యార్థికి చదవడానికి కష్టంగా ఉంది కాబట్టి చదవలేదు, కానీ పరీక్షలలో పెయిల్ కావడం ఇష్టంలేదు ఇతనిలోని సంఘర్షణ ఏది?
   1. ఉపగమ-పరిహార సంఘర్షణ
   2. ఉపగమ - ఉపగమ సంఘర్షణ
   3. పరిహార - పరిహార సంగర్షణ
   4. ద్వి ఉపగమ - పరిహార సంగర్షణ

8. కోల్‌బర్గ్ ప్రకారము వ్యక్తిలోని నైతికత, అతని సంజ్ఞానాత్మక వికాసము, పెంపకము, తన సామాజిక అనుభవాలపై ఆదారపడి ఉంటుంది. ఈ వాక్యము
   1. సత్యమైనది   2. అసత్యమైనది
   3. చెప్పలేము   4. ఏదీకాదు

9. క్రింది అంశాలలో ప్రజ్ఞ కాని అంశమేది?
   1. జ్ఞానము   2. వైఖరి
   3. స్మృతి   4. పైవన్నీ

10. 'Physiology' (ఫిజియాలజీ) అనే పదాన్ని నేర్చుకున్న విద్యార్థి తన జ్ఞానంతో Psychology (సైకాలజి) పదాన్ని పిసకాలజిగా చదవడం ఈ రకమైన అభ్యసనా బదలాయింపు అగును
   1. అనుకూల బదలాయింపు
   2. ప్రతికూల బదలాయింపు
   3. శూన్య బదలాయింపు
   4. పార్శ్వ బదలాయింపు

11. 'పవన్' వాస్తవిక వయస్సు, శారీరక మయస్సు రెండూ సమానమైతే ఈ విద్యార్థి యొక్క ప్రజ్ఞాలబ్ది ఎంత?
   1. 80   2. 110
   3. 100   4. నిర్వచించలేము

12. "బొగార్డెస్ సోషల్ డిస్టెన్స్ స్కేలు" అనునది ఈ అంశాన్ని మాపనము చేస్తుంది?
   1. వ్యక్తిలోని అభిరుచి   2. వ్యక్తిలోని వైఖరి
   3. వ్యక్తిలోని ప్రజ్ఞ   4. వ్యక్తిలోని సమజ సామర్థ్యం

13. విద్యార్థికి ఏ వికాస నియమాన్ని అనుసరించి మూర్తత్వం నుంచి అమూర్తత్వానికి పాఠ్యాంశాన్ని బోధించాలి?
   1. వికాసము అవిచ్ఛిన్నంగా జరుగదు
   2. వికాసము రెండు నిర్ధేశిక పోకడలను అనుసరిస్తుంది
   3. వికాసము క్రమానుగతాన్ని అనుసరిస్తుంది
   4. వికాసము అన్ని దశలలో ఒకే విధంగా ఉండదు

14. బజారులో తటస్థపడిన తన గురువును చూచి గౌరవముతో సమస్కరించిన విద్యార్థిని తన తండ్రి ఇంటివద్ద మెచ్చుకున్నాడు. ఆ రోజు నుంచి ఆ విద్యార్థి కనబడిన తన గురువులందరిని గౌరవిస్తూ ఉంటే ఈ అభ్యసనాన్ని ఏ సిద్ధాంతం ఆధారంగా వివరించవచ్చు?
   1. పావ్‌లోవ్ సిద్ధాంతము
   2. కార్యసాధక నిబంధనము
   3. పరిశీలనాభ్యసనము
   4. నమూనా అభ్యసనము

www.apteachers.in

www.apteachers.in

15. ఒక విద్యార్థి సచిన్ టెండూల్కర్ క్రికెట్ ఆటను చూసి ప్రేరేపితుడై నిరంతరం అదేవిధంగా బ్యాటింగ్ చేయడం చేసి ఫలితం పొందాడు. ఇందులో ఇమిడి ఉన్న అభ్యసనా సిద్ధాంతమేది?
   1. అంతదృష్టి అభ్యసనము 2. శాస్త్రీయ నిబంధనము
   3. పరిశీలనాభ్యసనము 4. కార్యసాధక నిబంధనము
16. తరగతి గదిలోని విద్యార్థుల అభిప్రాయాలకు ఉపాధ్యాయుడు సరైన గుర్తింపునిచ్చి వారికి అనుకూలంగా పాఠ్యాంశాలను బోధిస్తుంటే దీనిని ఈ నాయకత్వంగా బోధించాలి?
   1. నిర్దేశిత నాయకత్వం 2. సహభాగి నాయకత్వం
   3. నిరంకుశత్వ నాయకత్వం 4. ప్రత్యేకించలేము
17. జాతీయ ప్రణాళికా చట్రము-2005 కమిటీకి సారధ్యం వహించినవారు
   1. ఈశ్వరీభాయ్ పటేల్ 2. కొఠారీ
   3. రాణా సింఖియా 4. ప్రొఫెసర్ యశ్‌పాల్
18. అవధానం, అలోచన, సంశ్లేషణాత్మక ప్రత్యక్ష అనునవి ఈ అభ్యసన నియమానికి సంబంధించినవి?
   1. కార్యసాధక నిబంధనం 2. పరిశీలనాభ్యసనం
   3. యత్నదోష అభ్యసనం 4. అంతదృష్టి అభ్యసనం
19. ఉపాధ్యాయుడు తరగతి గదినందు పాఠ్యాంశాన్ని బోధిస్తూ విద్యార్థులను మూల్యాంకనం చేస్తుంటే దీనిని ఇలాంటి మూల్యాంకనంగా పిలుస్తారు?
   1. నిర్మాణాత్మత మూల్యాంకనం
   2. సంకలన మూల్యాంకనం
   3. నిరంతర ప్రమాణ మూల్యాంకనం
   4. లోప నిర్ధారణ మూల్యాంకనం
20. విద్యార్థి కేంద్రీకృత విద్యా పద్ధతికి సరియైన బోధనా పద్ధతి ఏది?
   1. కృత్యాధార పద్ధతి 2. ప్రశ్నోత్తర పద్ధతి
   3. ఉపన్యాస పద్ధతి 4. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి
21. మధు ఆక్సిజన్ ప్రయోగాన్ని ప్రయోగ పూర్వకంగా చేసి గుర్తుంచుకొన్నాడు. దీనిని ఈ రకమైన స్మృతిగా చెప్పవచ్చును
   1. బట్టీ స్మృతి 2. సంసర్గ స్మృతి
   3. క్రియాత్మక స్మృతి 4. నిష్క్రియాత్మక స్మృతి
22. క్రింది వాటిలో బహిర్గత ప్రేరణాకృత్యాన్ని గుర్తించండి?
   1. యామిని తరగతిలో తనకిష్టమైన కథలు చదవడం
   2. మౌనిష ఆట స్థలంలో తనకిష్టమైన ఆట ఆడుట
   3. జ్యోతి తల్లిదండ్రుల కోరిక మేరకు కష్టపడి చదువుట
   4. పునీత తన పార్శ్య పుస్తకాలను తనకు తానుగా చదువుట
23. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో బాగా వెనుకబడిన విద్యార్థులకు బోధనానమయం అనంతరం మళ్ళీ బోధనాభ్యసనను కల్పించుటను ఈ పద్ధతిగా పిలుస్తారు
   1. రెమిడియల్ టీచింగ్ 2. గ్రూప్ టీచింగ్
   3. మైక్రో టీచింగ్ 4. సఫిషియంట్ టీచింగ్
24. వ్యక్తి వేడి వస్తువును తాకగానే వెంటనే తన చేతిని వెనక్కి తీసుకోవడమనే ప్రక్రియను ఈ విధంగా పిలుస్తారు?
   1. సహజ ఉద్దీపన 2. సహజ ప్రతిస్పందన
   3. కృత్రిమ ఉద్దీపన 4. కృత్రిమ ప్రతిస్పందన
25. 'టాచిస్టాస్కోప్' అనునది వ్యక్తిలో దేనిని కొలుచుటకు ఉపయోగిస్తారు?
   1. వైఖరి 2. స్మృతి - విస్మృతి
   3. గుర్తింపు 4. ద్వంద్వ సంసర్గులు
26. ఉపాధ్యాయుడు చక్కని బోధనోపకరణాలను ఉపయోగించి పాఠ్యాంశాన్ని బోధించడం వలన విద్యార్థులు మంచి ప్రతిభ కలవారుగా తయారుకావడం నందు జోక్యచరమును గుర్తించండి?
   1. విద్యార్థులలో పెరిగిన ప్రతిభ
   2. ఉపాధ్యాయుడు కల్పించిన మంచి బోధనోపకరణాలు
   3. విద్యార్థులలోని ఏకాగ్రత, వైఖరులు
   4. పైవన్నీ
27. క్రింది వాటిలో సరికాని జత ఏది?
   1. కౌమారదశ - గుర్తింపు కోసం ప్రాకులాడేది
   2. శైశవదశ - ఆత్మ భావన ఏర్పడే దశ
   3. పూర్వబాల్యదశ - సాంఘిక వికాసానికి తొలిమెట్టు
   4. ఉత్తరబాల్యదశ - పాఠశాల దశ
28. క్రింది వాటిలో అశాబ్దిక పరీక్షను గుర్తించండి?
   1. ఆర్మీ జనరల్ పరీక్ష 2. ఆర్మీ ఆల్ఫా పరీక్ష
   3. బినే సైమన్ ప్రజ్ఞా పరీక్ష 4. ఆర్మీ బీటా పరీక్ష
29. క్రింద పేర్కొనబడిన వాటిలో కచ్చితంగా కొలవగలిగే భావన ఏది?
   1. విద్యార్థిలోని వికాసము
   2. విద్యార్థిలోని మూర్తిమత్వము
   3. విద్యార్థిలోని ఉద్వేగాలు
   4. విద్యార్థి యొక్క శారీరక పెరుగుదల
30. సాంఘిక వికాస సిద్ధాంతమును రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు?
   1. నోమ్‌చోమ్ స్కీ 2. జీన్ పియాజె
   3. వైగాట్ స్కీ 4. కోల్‌బర్గ్
31. "హవ్య వాహనుడు" - దీని పర్యాయ పదాలు
   1. అగ్ని, పవనుడు 2. అనిలుడు, మరుత్తు
   3. మరుత్తు, ఖగ వాహనుడు 4. అగ్ని, సప్త జిహ్వుడు
32. ఈ పురుషలో మాత్రమే లింగ భేదముంటుంది
   1. ప్రథమ పురుష ఏకవచనం
   2. ఉత్తమ పురుష ఏకవచనం
   3. మధ్యమ పురుష ఏకవచనం
   4. ప్రథమ పురుష బహువచనం

www.apteachers.in

www.apteachers.in

33. రాముడు జన్మించినది అనంతపురంలో, రాముడు పనిచేసినది అనంత పురంలో - ఈ వాక్యాలయొక్క సంయుక్త వాక్యం

1. రాముడు జన్మించి అనంతపురంలో పని చేశాడు
2. రాముడు జన్మించినది పనిచేసినది అనంతపురంలో
3. రాముడు జన్మించాడు కాబట్టి పనిచేసింది అనంతపురంలో
4. రాముడు జన్మించి పని చేసినది అనంతపురంలో

34. 'యూపదారువు' అనే పదానికి విగ్రహవాక్యం

1. యూపమును దారువును
2. యూపము కోసం దారువు
3. యూపం వల్ల దారువు
4. యూపము యొక్క దారువు

35. రాజ బింబాస్య రుక్మిణీ తేజరిల్లె సానబట్టిన మకరాంక శస్త్రమనగ - ఇందలి అలంకారం

1. ఉపమ  2. రూపక
3. అర్థాంతరన్యాస  4. ఉత్ప్రేక్ష

కింది గద్యాన్ని చదివి 36 - 40 వరకు ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి

సముద్రపు నీటిలో ఉప్పు ఎక్కువగా ఉన్న కారణంగా వాటిని మనం తాగలేం. ఒక వేళ అంత ఉప్పదనంతో కూడిన నీటిని తాగినా మన శరీరం తట్టుకోలేదు. అందుకే ఎవరైనా పొరబాటున కొంచెం సముద్రపు నీటిని తాగినపుడు ఆ నీటి సాంద్రత తగ్గడానికి ఎక్కువ మోతాదులో మంచి నీటిని తాగిస్తారు. మరి సముద్రంలోనే పెరిగే రకరకాల జీవులు ఉప్పు నీళ్ళు తాగి ఎలా బతుకుతాయి? అన్న ప్రశ్న మనకు సహజంగానే పుడుతుంది కదా! అసలు విషయం ఏమిటంటే.............

సముద్రంలోను, ఉప్పునీటి సరస్సుల్లోనూ బతికే జీవులు, తాము తీసుకునే ఆహారం, లభించే నీటితోనే తమ అవసరాలను తీర్చుకుంటాయి. అంటే ఇతరజీవుల శరీరంలో ఉండే మాంసం, నీరు వాటి శరీర అవసరాలను తీరుస్తాయి. అయితే ఆహారాన్ని మింగేటప్పుడు శరీరంలో ప్రవేశించే ఉప్పును వదిలించు కొనేందుకు జీవులలో వేర్వేరు ఏర్పాట్లు కనిపిస్తాయి. ఉదాహరణకు మొసళ్ళు, తాబేళ్ళు, కొన్ని రకాల పాములలో అవి కార్చే కన్నీటి ద్వారా శరీరంలోని ఉప్పు బయటికి పోతుంది.

36. ఈ ఖండిక చదవగానే మనకు సహజంగా పుట్టేప్రశ్న

1. ఉప్పునీరు తాగితే మనిషి ఎలా జీవించగలడు?
2. ఉప్పునీటిలో బతికే జీవులు ఎలా జీవిస్తాయి?
3. ఉప్పు నీటిని జీవులు ఎలా వదిలించుకుంటాయి?
4. ఉప్పు నీటిలో బతికే జీవులు మంచి నీటిలో ఎలా జీవిస్తాయి?

37. శరీరంలో చేరిన ఉప్పును వదిలించుకొనుటకు మొసళ్ళు ................

1. గుడ్లు పెడతాయి  2. చెమట ద్వారా వదులుతాయి
3. శ్వాస వదులుతాయి  4. కన్నీరు కారుస్తాయి

38. సముద్రపు నీటిని మనం తాగలేము. ఎందుకంటే.................

1. సముద్రపు నీరు తెల్లగా ఉంటుంది
2. సముద్రపు నీరు రుచిగా ఉంటుంది
3. సముద్రపు నీరు ఉప్పగా ఉంటుంది
4. సముద్రపు నీటిలో చేపలు ఉంటాయి

39. ఉప్పు నీటిని తాగితే ........................

1. మరణిస్తాం  2. మన శరీరం తట్టుకోలేదు
3. మన శరీరం నీరసంగా మారుతుంది
4. మన శరీరం కృశించి పోతుంది

40. ఉప్పు నీటిని పొరబాటున కొంచెం తాగితే విరుగుడుగా.......

1. సూది మందు వేయించుకోవాలి
2. ఎక్కువ మంచి నీటిని తాగాలి
3. తాగిన ఉప్పు నీటిని కక్కివేయాలి
4. నీరు కొంచెం కూడా తాగకూడదు

41 నుండి 45 వరకు గల ప్రశ్నలకు కింది పద్యాన్ని చదివి సమాధానాలు గుర్తించండి

నీవు సుభద్ర కంటె గడు నెయ్యము గారవముందలిర్పసం
భావన సేయు దిట్టినను పంకజనాభ యొకండు రాజసూ
యావభృథంబు నందు శుచియై పెనుపొందిన వేణి పట్టియీ
యేవురు జూడగా సభకు నీడ్చె కులాంగన నిట్లొనర్తురే

41. ఈ పద్యాన్ని రచించిన కవికి గల బిరుదు

1. ఆదికవి  2. శంభుదాసుడు
3. కవిబ్రహ్మ  4. గద్య తిక్కన

42. ఈ పద్యంలో గల 'భ' గణాల సంఖ్య

1. 16  2. 12
3. 8  4. 28

43. ఈ పద్యంలో కవి ఉద్దేశించినది

1. సుభద్ర కృష్ణుని ద్రౌపది కంటె ఎక్కువ గౌరవిస్తుందనడం
2. ద్రౌపది కృష్ణుని సుభద్రకంటె ఎక్కువ గౌరవిస్తుందనడం
3. కృష్ణుడు సుభద్రను ద్రౌపది కంటె ఎక్కువ గౌరవిస్తాడనడం
4. కృష్ణుడు ద్రౌపదిని సుభద్ర కంటె ఎక్కువ గౌరవిస్తాడనడం

44. ఈ పద్యంలో సూచించిన 'ఒకండు' అనునది ఎవరిని సూచిస్తుంది.

1. దుర్యోధనుడు  2. దుశ్శాసనుడు
3. కర్ణుడు  4. ధృతరాష్ట్రుడు

45. పై పద్యంలో సవర్ణదీర్ఘ సంధికి ఉదాహరణగా నిలిచే పదం

1. కులాంగన  2. సభకునీడ్చె
3. సంభావనసేయు  4. ఇట్లొనర్తురే

46. "దట్టమైన అడవిలో ప్రాణం లేనిది ప్రాణం ఉన్న జీవిని వేటాడు తుంది" ఈ పొడుపు కథకు అర్థం

1. వల  2. గొడ్డలి
3. గునపం  4. దువ్వెన

www.apteachers.in

47. దేవాలయాల్లో పూజాకైంకర్యాలలో నృత్య గానాదులకు నియమింప బడిన భక్తురాలును 'దేవదాసి' అంటారు. ప్రస్తుతం ఈ పదం "వేశ్య" అనే నిందార్థం వచ్చింది. ఇటువంటి అర్థపరిణామాన్ని భాషాశాస్త్రంలో "అర్థాపకర్ష" (Degradation of meaning) అంటారు. కింది వాటిలో 'నిందార్థం' పొందిన పదాలు

1. ముష్టి, దాహం, సూది, మర్యాద
2. ఛాందసుడు, సన్యాసి, కళావంతులు, కైంకర్యం
3. చీర, సాహెబు, వస్తాదు, పత్రం
4. ఆకాశరామన్న, చక్రకేళి, ఐదువరాలు, చందమామ

48. గ్రాంథిక భాషలో 'ఊయి'కి బహువచనం

1. ఊళ్ళు　　2. ఊయిలు
3. ఊలు　　4. ఊడ్లు

49. క్రింది వాక్యాలను వరుసక్రమంలో పేర్చుము

ఎ. ఇది చైత్రమాసం, శుద్ధపాడ్యమి నాడు వస్తుంది
బి. ఉగాది వసంత ఋతువులో వస్తుంది
సి. ఉగాది తెలుగువారి పండుగలలో మొదటిది
డి. ఈ పండుగకు ఉగాది పచ్చడి చేస్తారు

1. డి, ఎ, బి, సి　　2. ఎ, సి, బి, డి
3. బి, సి, ఎ, డి　　4. సి, బి, ఎ, డి

50. "గాలిమేపరి దొర" అంటే

1. అగ్ని దేవుడు　　2. ఆంజనేయుడు
3. వాయు దేవుడు　　4. నాగరాజు

51. భూతకాలిక అసమాపక క్రియకు ఉదాహరణ

1. వెళ్ళి　　2. వెళ్తూ
3. వెళ్తోంది　　4. వెళ్తే

52. 'ఆవు' అనునది

1. మహతీ వాచకం　　2. మహద్వాచకం
3. అమహద్వాచకం　　4. ఉభయవాచకం

53. క్రింది వానిలో నిత్య బహువచనాలు కానివి

1. పాలు　　2. మినుములు
3. చేమంతులు　　4. పేలాలు

54. 'సూర్యుడు తూర్పున ఉదయించును' అనునది

1. భవిష్యత్కాలం　　2. వర్తమాన కాలం
3. భూత కాలం　　4. తద్ధర్మార్థక కాలం

55. విద్యార్థులు సన్నిహిత సంబంధంగల అంశాల మధ్య సామ్య భేదాలను కనుగొంటారు - అనునది ఏ లక్ష్యానికి స్పష్టీకరణ

1. అవగాహన　　2. వినియోగం
3. సంస్కృతీ సంప్రదాయాలు　　4 నైపుణ్యం

56. విద్యార్థుల సముపార్జనను తెలుసుకొనుటకు ఉపాధ్యాయులు చేపట్టు చర్యలలో సమగ్రము, సర్వతో ముఖమైనది

1. నికష　　2. పరీక్ష
3. పరిగణన　　4. మూల్యాంకనం

www.apteachers.in

57. పద్యబోధనలో తప్పనిసరియైె గద్యబోధనలో అంతగా అవసరంలేని ఉపసోపానాలు

1. విశేషాంశాల పరిచయం- ఉపాధ్యాయుల ద్వితీయపఠనం
2. స్థూలార్థ సంగ్రహణం - ఉపాధ్యాయుల పున:పఠనం
3. ఆర్థగ్రహణం - ఉపాధ్యాయుల ఆదర్శపఠనం
4. పూర్వకథాపరిచయం - విద్యార్థి పఠనం

58. విద్యార్థి ప్రభావితం చేసే అన్ని అంశాలు చేర్చబడేది

1. పాఠ్యపుస్తకం　　2. మౌలిక విద్యాప్రణాళిక
3. విద్యాప్రణాళిక　　4. పాఠ్యప్రణాళిక

59. 'చూపుమేర-పలుకుమేర' ల ప్రస్తావన గల నైపుణ్యం

1. శ్రవణం　　2. భాషణం
3. లేఖనం　　4. పఠనం

60. క్రింది వానిలో ద్విసార్శ్వ ఉపకరణాలు

1. దూరదర్శన్　　2. సినిమా
3. తోలుబొమ్మలు　　4. స్థూలాకృతి చిత్రాలు

61. Which of the below is called as "Ehglisc"?

1. Angles　　2. Saxon
3. Anglo-Saxon　　4. French

62. If a language is learnt from the utilitarian point of view for a specific purpose such as business, tourism etc, it becomes

1. Global language
2. Foreign language
3. Second language
4. Oriental language

63. Which of the below are produced with a portial or complete stoppage of air passage.........

1. Vowels　　2. Consonants
3. Semi-Vowels　　4. Diphthongs

64. Which of the below tune be used for the below statement "Life is not a bed of roses".

1. Falling tune
2. Rising tune
3. Falling -Rising tune
4. Rising-Falling tune

65. The importance of developing writing skill among the children is

1. take notes from books, news papers, lectures etc..
2. reinforce vocabulary and structures already masters orally
3. asking pupils to read aloud different words/ pharases or sentences so as to know their pronunciation and to correct them
4. learn the motor skills of good mand writing

1. 1 & 2 only　　2. 2 & 3 only
3. 1, 2 & 3 only　　4. 1, 2 & 4 only

66. Which of the below are the qualities of good text book
1. sufficient sdubject matter
2. poems should be suitable for enjoyment and recitation
3. opportunity for oral work
4. The general get up should be good; affordable price and binding should be srtong
1. 1 & 4 only 2. 1, 2, 3 & 4
3. 1, 2 & 4 only 4. 3 & 4 only

67. Why do we need rhymes in our language curriculum/ sullabus?
1. Rhymes bring liveliness to the classroom
2. Rhymes arouse interest in the students to learn the language
3. Due to the rythm of the language, it is easy for the students to remember the rhymes well for a long time
`4. Students can get the power of imagination
1. 1,2 & 3 only 2. 1,2,3 & 4
3. 1 & 4 only 4. 1 & 2 only

68. Supply articles for the below
"Yesterday I gave you ........toy I liked .....best of all
1. The, No article 2. The, the
3. the, a 4. a, the

69. Which of the below is correct interms of articles
1. Gold is a valuable metal
2. Cotton is cultivated on a large scale in India
3. The gold in my ring is too soft
4. The silver I have used for my chain, was bought in Kadapa
1. 1 & 2 only 2. 3 & 4 only
3. 1,2,3 & 4 4. none

70. Which of the below is correct in terms of concord of the verb with the subject
1. Extra police were drafted in to the district
2. The poultry is being fed
3. The clergy are models for ethics
4. People are always so inquisitive
1. 1,2 & 3 only 2. 1 & 4 only
3. 1,3 & 4 only 4. 1, 2, 3 & 4

71. Which of the below is correct
1. More than one person is involved in this
2. Half of the land is cultivated
3. Half of the apples are bad
4. Above all

72. Which of the below verbs are not used transitively
1. looks 2. seems
3. flys 4. writes
1. 1 & 3 only 2. 2 & 3 only
3. 1 & 2 only 4. 3 & 4 only

73. The correct transformation of the below is
www.apteachers.in
" I hate people looking at me"
1. I hate being looked at 2. I hated being look at
3. I hate of looking at 4. I, my self hate others

74. Which of the below distractor could smell as same as the below statement
" I will leave a message for you before nine tonight. This means that we are meeting tomorrow"
1. If you get a message from me before nine tonight, it means we are meeting tomorrow
2. If you get a message from me before nine to night, it mean we are meeting tomorrow
3. If you get a message from me before nine to night, it will mean that we are meeting tomorrow
4 Above all

75. Select the correct option for below
" Kiran Reddy has written and published many stories for Children"
1. Many stories has been written and published by Kiran Reddy for children
2. Many stories have been written and published by Kiran Reddy for children
3. Many stories have being written and published by Kiran Reddy for children
4. Children have been sritten

76. Pair the below two statements in to one for a meaningful sentence
" I do not know the actual details. I was not present at the venue"
1. As I do not know the actual details, I was not present at the venue.
2. As I was not present at the venue, I do not know the actual details.
3. Though I was not present at the venue, I know the actual details
4. When I was not present at the venue, I got the actual details

77. "Come over for dinner", my friend said
The above can also be written as
1. My friend invited me for dinner.
2. My friend said to me that come for dinner.
3. My friend has urged that attend for dinner
4. Above all

78. Opt the correct option for the below
" I was ill. I went to the doctor"
1. I went to the doctor as I was ill.
2. I went to the doctor since I was ill
3. I went to the doctor because I was ill.
4. Above all

www.apteachers.in

79. " Go and fetch me a piece of chalk"- can be corrected and written as

1. Feter me a piece of chalk
2. move and feter me piece of chalk
3. Fetch me a chalk piece
4. move and fetch me a chalk piece

80. " It is ten past eight o'clock"- can be corrected and written as

1. It is ten minutes past eight O'clock
2. It is ten past eight
3. It is fifty minutes to nine O'clock
4. Above all

81. "I pray for your success"

Express the above, by using a noun clause

1. I pray that you may succeed
2. I pray that you may be successful
3. 1 & 2 4. only B

82. " It is none of my business to go there"

The above incorrect expression can be corrected as

1. It is not my business to go there
2. It is no business of mine to go there
3. It is none of my business to go there
4. It is not my work to do

83. He got up. He looked about everywhere. He could not perceive his companions.

( Combine the above in to a compound sentence)

1. He looked and got up for his companions but could not percieve
2. He got up and looked everywhere, but could not percieve his companions
3. He got up and looked about everywhere, but could not perceive his companions
4. He got up and looked around, but could not perceive his friends

84. " I am very busy. I cannot talk to you "

( conbine the above two simple sentence by using infinite)

1. I am so busy that I cannot talk to you
2. I am too busy to talk to you
3. I am too busy to talk you
4. I am very busy that I can't talk to you

85. Aravind Kezriwal resigned today. He was one of the greatest Chief Ministers

( combine the above in to one sentence by using noun or Noun Phrase in apposition)

1. Aravind Kezriwal, who resigned today was one of the greatest Chief Ministers.
2. Aravind Kezriwal, one of the greatest Chief Ministers, resigned today.

www.apteachers.in

3. Aravind Kezriwal, the greatest Cief Minister, resigned today
4. Aravind Kezriwal, the resigned Chief Minister, was the greatest

86. "If I were you, I would not behave like this"

The equalent sentence in meaning for the above is

1. If I was you, I would not behave like that.
2. Were I you, I should not behave like that.
3. Were I you, I would not behave like this.
4. If I were you, I would behave like this.

87. Which of the below distractor carries that the principal rejected his application for leave

1. The principal turned down his applination for leave
2. The principal turned out his applination for leave
3. The principal turned up on his applination for leave
4. The principal turned up his applination for leave

88. The work 'attack' means

1. Charge 2. assault
3. invade 4. face
1. 1, 2 & 3 only 2. 1, & 3 only
3. 2 & 4 only 4. 1, 2, 3 & 4

89. Which of the below is the usual salutation in business and other formal letters?

1. Dear Sir 2. Dear Mr. Kiran Reddy
3. Dear Madam 4. Above all

90. Which of the below is a subscription for formal letters

1. Yours truly 2. Yours sincerely
3. Yours affectionately 4. Yours ever

91. 2/3, 8/9, 32/81, 10/27 ల క.సా.గు.

1. 3 / 160 2. 160/ 3
3. 160 4. 115/ 160

92. క్రింది వానిలో ప్రధానసంఖ్య

1. 306 2. 201
3. 301 4. 405

93. 368 కి సమానమైన రోమన్ సంజ్ఞ

1. CCCLXVII 2. CCCLXVIII
3. DCLXVII 4. DCCLXXI

94. క్రింది వానిలో కరణీయ సంఖ్య

1. $\sqrt{2}$ 2. $\sqrt{3}$
3. $\sqrt{5}$ 4. పైవన్నీ

95. సమాంతర రేఖలను ఖండించే తిర్యగ్రేఖకు ఒకే వైపుగల అంతర కోణాలు

1. సమానాలు 2. పూరకాలు
3. సంపూరకాలు 4. $360^0$

www.apteachers.in

96. ఒక సంఖ్యకు దాని 15% విలువ కలిపిన 46 వచ్చును ఆ సంఖ్య ఏది?

1. 40 2. 240/23

3. 460/213 4. 38

97. 4, 5, 7, 3, $x$, 8, 10 ల సగటు 6 అయిన $x$ విలువ

1. 7 2. 3

3. 8 4. 5

98. ఒక వ్యక్తి జీతం మొదట ప్రస్తుత జీతంలో 20% తగ్గించి తరువాత 20% జీతం పెంచినారు. అయిన ఆ వ్యక్తి జీతంలో మార్పు

1. మార్పు ఉండదు 2. 4% తగ్గినది

3. 4% పెరిగినది 4. 2% తగ్గినది

99. ఒక టి.వి.ని రూ.19,800 లకు అమ్మటం వలన 10% నష్టం వచ్చింది. దానిపై 10% లాభం రావాలంటే ఎంత ధరకు అమ్మాలి

1. 22000 2. 24200

3. 24000 4. 23200

100. ఒక చతురస్రాకారపు పలక పొడవును రెట్టింపు, వెడల్పును సగం చేస్తే వైశాల్యంలో మార్పుశాతం

1. 50% పెరుగుదల 2. 50% తగ్గుదల

3. మార్పు ఉండదు 4. 100% తగ్గుదల

101. కమ్మీ రేఖా చిత్రంలో ఉండేవి

1. సెక్టార్‌లు 2. దీర్ఘ చతురస్రాలు

3. చతురస్రాలు 4. త్రిభుజాలు

102. వృత్త రేఖా చిత్రంలో ఉండేవి

1. సెక్టార్‌లు 2. దీర్ఘ చతురస్రాలు

3. చతురస్రాలు 4. త్రిభుజాలు

103. క్రింది వానిలో 8 చే నిశ్శేషంగా భాగించబడు సంఖ్య

1. 67220 2. 96120

3. 14478 4. ఏదీకాదు

104. రెండు సంఖ్యల నిష్పత్తి 4 : 5 వాటి గ.సా.భా. 19 అయిన క.సా.గు.

1. 19 2. 380

3. 20 4. 9

105. ఒక కోణము దాని సంపూరక కోణమునకు నాలుగు రెట్లుకు $15^0$ తక్కువైన దాని విలువ

1. $120^0$ 2. $135^0$

3. $147^0$ 4. $162^0$

106. ఒక పేజీ మందం 4 1/2 మి.మీ. అయిన 540 మి.మీ మందం గల పుస్తకంలో పేజీల సంఖ్య

1. 120 2. 540

3. 1080 4. 60

107. ఒక చతురస్రంపై త్రిభుజం అమర్చిన విధంగా ఒకగోడ ఉంది. గోడ పొడవు 13మీ గోడ గరిష్ఠ ఎత్తు18మీ. అయిన గోడ వైశాల్యం ఎంత?

www.apteachers.in

1. 169 2. 32.5

3. 201.5 4. 201

108. $3.\bar{6} - 0.\bar{8}$ విలువ

1. $2.\bar{7}$ 2. $2.\overline{78}$

3. $2.\bar{4}$ 4. ఏదీకాదు

109. ఏ రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలుండును అను ధర్మం

1. సంవృత 2. సాంద్రత

3. సంక్రమణ 4. స్థిత్యంతర

110. క్రింది వానిలో లీపు సంవత్సరం కానిది

1. 1720 2. 1200

3. 1700 4. ఏదీకాదు

111. శంకువు యొక్క నిలువు మధ్యచ్ఛేధం

1. సమద్విబాహు త్రిభుజం 2. దీర్ఘ చతురస్రం

3. చతురస్రం 4. వృత్తం

112. 1 నుండి 100 వరకు గల బేసి సంఖ్యల సరాసరి

1. 2 2. 50

3. 51 4. 52

113. క్రింది వానిలో శుద్ధ సంఖ్య

1. 6 2. 28

3. 496 4. పైవన్నీ

114. 50 నుండి 70 వరకు గల ప్రధాన సంఖ్యలు

1. 4 2. 5

3. 2 4. 3

115. చిన్న ప్రేగు సంబంధించి సరియైన వరుసక్రమం

1. ఆంత్రమూలం, జెజునం, శేషాంత్రికం

2. జేజునం, ఆంత్రమూలం, శేషాంత్రికం

3. ఆంత్రమూలం, శేషాంత్రికం, జెజునం

4. శేషాంత్రికం, ఆంత్రమూలం, జెజునం

116. ఈ క్రింది వానిలో సరికానిది

1. కాల్సిఫెరాల్ - విటమిన్D

2. రికెట్స్ - విటమిన్ E లోపం

3. అల్బునిజం - మేలనిన్ లోపం

4. కెరాటిన్ - గిట్టలు

117. ఒక మొక్క ఏకలింగ పుష్పాలను కలిగి ఉన్నది దానిలో .......

1. ఆత్మ పరాగ సంపర్కం జరుగును

2. పరపరాగ సంపర్కం జరుగును

3. ఆత్మపరాగ మరియు పరపరాగ సంపర్కం జరుగును

4. ఏదీ జరుగదు

118. ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రాలు

1. మస్తిష్కం 2. అనుమస్తిష్కం

3. ద్వారగోర్థం 4. హైపోథాలమస్

www.apteachers.in

119. బాటిల్ రూపంలో అమ్ముతున్న నీరు ఏ పద్ధతిలో తయారు చేస్తారు
1. వడపోయడం 2. ఆస్మాసిస్
3. రివర్స్ ఆస్మాసిస్ 4. క్లోరినేషన్

www.apteachers.in

120. డయేరియా వ్యాధి లక్షణాలు కానిది
1. కలుషిత నీరు తాగడం ద్వారా వచ్చును
2. విరేచనాలు, వాంతులు కావడం
3. శరీరం నుండి ఎక్కువ నీరు బయటకు పోతుంది
4. DPT టీకా తీసుకోవాలి

121. RCC అనగా
1. రీ ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ సిమెంట్
2. రీ ఇన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్
3. రెయిన్ కాంక్రీట్ సిమెంట్
4. రెయిన్ సిమెంట్ కాంక్రీట్

122. మనం నిమిషానికి ఎన్నిసార్లు గాలి పీలుస్తాము
1. 10 2. 7 3. 18 4. 20

123. BCG టీకాలు ఏ వ్యాధి నివారణకు, ఎన్నిరోజుల పిల్లలకు ఇవ్వాలి
1. క్షయ, 2 సంII
2. గొంతువాపు, 15 రోజుల పిల్లలకు
3. తట్టు, అప్పుడే పుట్టిన పిల్లలకు
4. క్షయ, 0 - 15 రోజుల పిల్లలకు

124. ఈ క్రింది వానిలో సరికానిది
1. దంతాలు, ఎముకలు ఉత్పత్తికి Ca, P అవసరం
2. రక్తం ఏర్పడటానికి fe అవసరం
3. వైట్‌లెగ్ హార్న్ కోళ్ళు సంవత్సరానికి 280 గుడ్లు పెట్టును
4. మొక్కలలో, జంతువులలో విటమిన్ C ఉండును

125. శాశ్వత జల కాఠిన్యానికి కారణం
1. నీటిలో కాల్షియం క్లోరైడ్ ఉండును
2 నీటిలో కాల్షియం సల్ఫేట్‌లు ఉండును
3. మెగ్నీషియం క్లోరైడ్ ఉండును 4. పైవన్నియు

126. కీళ్ళకు సంబంధించి సరియైనది
1. ముంజేతి కీళ్ళు వెనుకవైపు వంగును
2. పై దవడలో ఉండేవి కదిలే కీళ్ళు
3. ముంజేతి కీళ్ళు ముందువైపుకు వంగవు
4. మోకాళ్ళ కీళ్ళు వెనుకవైపు వంగును

127. సౌర కుటుంబంలోకెల్లా అత్యంత పెద్ద గ్రహం
1. భూమి 2. బుధుడు
3. గురుడు 4. శని

128. IST (భారత ప్రామాణిక కాలం), GMT (అంతర్జాతీయ ప్రామాణిక కాలానికి) మధ్య వ్యత్యాసం
1. 1 గంట 2. 4 గంటలు
3. 8 గంటలు 4. 5 1/2 గంటలు

129. భారతదేశంలో అత్యధికంగా పండే పంట
1 గోధుమ 2. వరి
3. జొన్న 4. బార్లీ

130. ఆంధ్రప్రదేశ్‌లోని మంచినీటి సరస్సు
1. పులికాట్ 2. సాంబార్
3. కొల్లేరు 4. లోక్‌తక్

131. సింధూ ప్రజల ఆరాధ్య దైవం
1. రాముడు 2. విష్ణువు
3. ఇంద్రుడు 4. అమ్మతల్లి

132. బుద్ధుడు నిర్యాణము పొందిన ప్రదేశం
1. కుశీ నగరం 2. పావపురి
3. సారనాథ్ 4. కుందలవనం

133. విజయనగర రాజులలో అగ్రగణ్యుడైన శ్రీకృష్ణదేవరాయలు ఏవంశస్థుడు
1. సంగమ 2. సాళువ
3. తుళువ 4. అరవీటి

134. శేషాచల కొండలపై గల ప్రముఖ దర్శనీయ ప్రదేశం
1. సింహాచలం 2. అహోబిలం
3. శ్రీశైలం 4. తిరుపతి

135. ప్రస్తుతం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఎన్ని
1. 4 2. 6
3. 8 4. 10

136. ప్రస్తుత భారత రాష్ట్రపతి
1. హమీద్ అన్సారి 2. మీరాకుమార్
3. ప్రణబ్‌ముఖర్జీ 4. మన్‌మోహన్ సింగ్

137. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ కలదు
1. న్యూయార్క్ 2. జెనీవా
3. రోమ్ 4. వియన్నా

138. మన రాష్ట్ర పుష్పం
1. తామర 2. కలువ
3. చేమంతి 4. మందార

139. బెల్ అనే మహాశయుని అభిప్రాయలో గణితం అనేది
1. పరికల్పిక ఉత్పాదక వ్యవస్థ
2. ఆత్మయొక్క ఉత్తమోత్తమమైన మార్గం
3. సంఖ్యలు, మాపనుల విజ్ఞానం
4. అవశ్యక పర్యావసానాలను ఊహించే విజ్ఞానం

140. రెండు సంఖ్యల లబ్ధం వాటియొక్క మొత్తంలోసగం ఉంటుంది అని ఉపాధ్యాయుడు అనగానే విద్యార్థి $xy = \frac{x+y}{2}$ అన్నాడు. అనునది ఏ లక్ష్యాన్ని సూచించును
1.జ్ఞానం 2. అవగాహన
3. వినియోగం 4. నైపుణ్యం

www.apteachers.in

141. సమాంతర చతుర్భుజంలో ఎదురెదురు భుజాలు సమానము మరియు సమాంతరాలు అనే అంశంను సాదారణీకరించటానికి తోడ్పడే విధానం
1. ఆగమన పద్ధతి
2. నిగమన పద్ధతి
3. విశ్లేషణ పద్ధతి
4. సంశ్లేషణ పద్ధతి

142. దశాంశ భిన్నంలో పూర్ణాంక భాగం, దశాంశ భాగం వేరుపరచి చూపటానికి తోడ్పడే గణిత పేటికలోని పరికరం
1. డామినోలు
2. పూసల చట్రం
3. ఘనాకార కడ్డీలు
4. భిన్నాల చట్రం

143. 3వ తరగతిలో సంఖ్యామానం, 4వ తరగతిలో సంకలనం, 5వ తరగతిలో వ్యవకలనంను మొత్తంగా చెప్పడం కరికులం నిర్మాణ పద్ధతులలో దేనిని తెలుపును
1. శీర్షిక విధానం
2. ఏకకేంద్ర విధానం
3. సర్పిల విధానం
4. కాలక్రమ విధానం

144. గణిత సాధనా పరీక్ష తయారీలో బ్లూప్రింట్‌లో నేరుగా చూడలేనిది
1. ప్రశ్నస్థాయి భారత్వం
2. లక్ష్యరూప భారత్వం
3. కఠినస్థాయి భారత్వం
4. విషయరూప భారత్వం

145. సరళస్వభావత, ఉపజ్ఞత, విశ్వసనీయత అనేవి విజ్ఞానశాస్త్రంలో ఏ విలువను తెలియజేయును
1. నైతిక విలువ
2. ప్రయోజన విలువ
3. క్రమశిక్షణా విలువ
4. సృజనాత్మక విలువ

146. చల్లని నీటిని త్రాగడం వలన ఎనిమిల్ పూత చెడిపోతుందని తెలుసుకున్న విద్యార్థి ఆ రోజు నుండి చల్లని నీటిని త్రాగడం మానివేయడం ఏ లక్ష్యాన్ని తెలుపును
1. జ్ఞానం
2. అవగాహన
3. వినియోగం
4. నైపుణ్యం

147. బాయిల్ నియమం, చార్లెస్ నియమం, గ్రాహం నియమాలలో గల సహసంబంధం ఏ రెండు శాస్త్రాల కలయిక
1. విజ్ఞాన శాస్త్రం - జీవ శాస్త్రం
2. విజ్ఞాన శాస్త్రం - చరిత్ర
3. విజ్ఞాన శాస్త్రం - గణితం
4. విజ్ఞాన శాస్త్రం - భూగోళ శాస్త్రం

148. మొక్కల యొక్క జీవన విధానం, శ్వాసక్రియ, కిరణజన్య సంయోగ క్రియ పరిశీలించటానికి తోడ్పడే నిర్మాణం
1. అక్వేరియం
2. హెర్బేరియం
3. వైవేరియం
4. టెర్రేరియం

149. NCF-2005 వారు కరికులం నిర్మాణంలో చేర్చిన అంశాలలో లేనిది
1. లింగ వివక్ష తొలగింపు
2. స్త్రీ - పురుష సమానత్వం
3. జాతీయ - అంతర్జాతీయ అవగాహన
4. కుల-మత జాతి విభేదాల తొలగింపు

150. నిర్మాణాత్మక మూల్యాంకనం వాడదగు సందర్భం
www.apteachers.in
1. అభ్యసనలో అవరోధాలు గుర్తించుటకు
2. నిరంతర ప్రతిపుష్టిని అందిస్తుంది
3. సెమిష్టర్ కాలం తర్వాత సాధన తెలుసుకొనుటకు
4. సహజ సామర్థ్యాల అంచనా కొరకు

***ALL THE BEST***

www.apteachers.in